YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com

9

# తెలుగు మాండలికలు



**P Seetha II Bsc computer science**
**Dr. Lakki reddy Hanimi reddy Govt degreecollege Mylavaram**
**seethaparikela22@gmail.com**

---

**1.0 పరిచయం :**

తెలుగు భాష మాట్లాడేవారు పదికోట్ల పైగా ఉన్నారని, చాలమంది చెప్పగ విన్నాం . అంతే కాదు; మూడు వేల ఏళ్ల క్రితం మనం ఈ గడ్డమీద ఏ తల్లి బిడ్డగానో పుట్టి, ఆ తేనెపలుకుల తెలుగే మనను పెంచి పోషించిందన్నమాట. ఒకసారి మనస్సున పడ్డ భాష ఇక విడిచిపోదు. అందువల్ల ఇప్పుడు కూడ ఆ తెలుగు తేనెలకు మనం బిడ్డల మనిపించుకోవడం మనందరి అదృష్టం అని శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారు ఎంతో గొప్పగా చెప్పారు.

**2.0 కీలక పదాలు :**

భాష, మాండలికాలు,భావనలు, తెలుగుభాష ,వ్యాప్తి, భాష ,మండలం, సాహిత్య ప్రయోగాలు, పరిశీలన.

**3.0 భాష కొన్ని మౌలిక భావనలు :**

భాష మనకు ఎంతో విలువయినది. మనం మనుషులు అనిపించుకోవడానికి, మనకు భాష ఉండడం కూడా ఒక కారణం. ఏమంటే మనం భాషలో ఆలోచిస్తాం. భాషతో మాట్లడతాం.. భాషలో రాస్తాం.. అవతలి వ్యక్తి మనస్సులో అనుకున్నదేమిటో మనకు తెలియవస్తుంది. లేకపోతే మనకు ఆ వ్యక్తి మధ్య ఉలూకు పలుకు ఉండదు. మనం మూగవాళ్లలో జమ అవుతం. అలా ఉండలని ఎవరం కోరుకోము గదా! భాష అందరికీ ఉంది. అంటె మానమందరం, భాష మాట్లాడే ఒక కుటుంబంలో వ్యక్తిగా పుట్టము. అటువంటి కుటుంబం ఇంటింటికి ఒకటి ఉండవచ్చు. ఒక ప్రాంతం, ఒక వర్గంలో, ఒక సమాజంలో', దేశంలో, ప్రపంచంలో అన్ని కుటుంబాలకు ఏధో ఒక భాష తప్పకుండ వాడుకలో ఉంటుందన్నమాట, ఆ భాష, కుటుంబంలో పుట్టిన ప్రతి ఒక్క పిల్లవాడికి పసితనం నుంచి చెవినపడుతూనే ఉంటుంది. నోటి నుంచి వెలువడిన ధ్వని సాంకేతల నీయత నిర్మానాన్నే భాష అనడం ప్రారంభించారు. కాని అక్కడితో ఆగిపోలేదు భాష. లేఖన, లేపన సాంకేతాలను ఏర్పరుచుకుంది. చదునుగా ఉండే వచ్చి మట్టి పెంకులమీద కట్టె

పుల్లవంటి ఏ సాధనంతోనో కొన్ని సంకేతలను గీసి వాటిని కాల్చి భద్రపరిచారు;లేదా కొన్నిటిని గోడలకు అతుకు పెట్టారు. చేతితో అక్షరాలు కూర్చే పద్ధతిపోయి కంప్యూటరు మీద ఇప్పుడూ డి. టీ. పి చేసి అచ్చు పుస్తకాలు ప్రచురించే సౌకర్యం ఏర్పడింది.

**4.0 తెలుగు భాష పుట్టుపూర్వోత్తరాలు :**

కొన్ని వందల భాషలు వాడుకలో ఉన్న భారతదేశంలో మొదటిగా పరిగణనకు వచ్చే భాష కుటుంబాలు రెండున్నాయి : హింద్వార్యభాషా కుటుంబం, ద్రావిడభాషాకుటుంబం. " దక్షిణ" ద్రావిడ ఉపకుటుంబం మరి రెండు శాఖలుగా చీలింది: (1) తమిళం, మలయాళం, కన్నడం, కొడగు, తోద, కోత; (2) తెలుగు, కూయి, కువి, కూబీ, గొండి, పెంగో, మాండ, పర్జీ, కోలామీ, నాయకి, ఒలరి, గదబ మధ్య ద్రావిడ భాషలు. కురుక్, బ్రహూయి ఉత్తరా ద్రావిడ భాషలు. దక్షిణ ద్రావిడ భాషలు 6. మధ్యద్రావిడ భాషలు 12. ఉత్తరద్రావిడ భాషలు3. మొత్తం ద్రావిడ భాషలు 21.

"తెలుగు" దక్షిణ ద్రావిడ భాషల నుంచి ఎప్పుడు వేరుపడదో గట్టిగా చెప్పలేము గాని క్రీ. పూ. 5,6 శతాబుల నాటికి తెలుగు ప్రత్యక భాషగా ఏర్పడ్డాట్టు . మూడువేల ఏళ్లనాటి తెలుగు సాంస్కృతి- స్వరూపం మనకు గోచరిస్తుంది. బరో, ఎమెనో అనే ఇద్దరు పండితులు 1961 లో ద్రావిడ భాషల వ్యుత్పత్తి నిఘు0టువు ను ప్రచురించారు. 1984 లో దాని పరిష్కృతప్రతి అచ్చయింది.

**5.0 భాష మండలికత :**

మనం రైలులోనో బస్సులోనో దూరప్రాయణం చేస్తునపుడు తొట్టి ప్రయాణికులు మాట్లాడేమాటలు మనకు చెవిన పడుతుంటాయి. వాళ్లు మాట్లాడుకునే విషయం మనకు ఆసక్తి కలిగించపోయిన వాళ్ల మాట్లాడే భాషతీరు మనను ఆకర్షించవచ్చు. తరచుగా ప్రయణాలుచేసేవాళ్లు, వివిధ ప్రాంతాల వాళ్లు వాడుకలతో, వివిధ సామాజిక వర్గాలవాళ్లు వాడుకలతో, చదువుకొనవాళ్ళ, చదువుకొనివాళ్ళ వాడుకభాష శైలులతో పరిచమయి ఉంటారు. మండలికమనేది మండల సంబంధమయినది. మందలమనే మాటకు వేరువేరు అర్ధాలు ఉన్నాయి;(1) సమూహం, (2) వలయకారంగా తీర్చిన ఒక వ్యూహం (3) సూర్యచంద్రులు బింబం;(1) పరివేషం, దేశం మొదలుయిన అర్ధాలు సూర్యచంద్రుల నిఘు0తువు లో కనిపిస్తాయి. కొన్ని మందులు మాండల కాలం సేవించాలాంటారు, ఆయుర్వే వైద్యులు. ఇక్కడ మందలమం నలబై రోజులనామాట.

మనుషులలాగే భాషలు కూడ పుడతాయి, పెరుగుతాయి, బతుకుతాయి, తరుగుతాయీ, నశిస్తాయి. మనిషి మంచి ఆరోగ్యంగా ఉంటే సుమారు నూరేలు బాటకవచ్చు. కాని మరణం తప్పదు, ఎప్పటికో అప్పటికి. కాని భాష విషయం అలా కాదు ;ఎన్ని వేల సంవత్సరాలయిన బాటకవచ్చు ఆ భాషా సమాజికులు దాన్ని  వాడుతూనే ఉన్నట్లయితే. సంస్కృతం, హీబ్రూ భాషలు ఎప్పుడో వాడుకలో ఉండి, తరవత జనవ్యవహారం లో నుంచి తొలగిపోయాయి. భాషకు మార్పు సహజం. ఆ మార్పువల్ల మండలికాలు ఏర్పాడతాయి. ప్రాంతీయ మండలికాల తరవాత చెప్పుకోవలసినవి వర్గమండలికలు. చేసే వృతులను బట్టి తదితర కారణాలను బట్టి వర్గ మండలికాలు ఏర్పాడతాయి.

**6.0 సాహిత్య ప్రయోగాలు- పరిశీలన:**

ఒక రచనలో పాత్ర పలికేది మాత్రమేకాక రచయత చెప్పేది కూడ పూర్తిగా మండలికంలో ఉంటే అది మాండలిక రచన అవుతుంది. అలాటి రచనలు మనకు దాదాపు అన్ని సృజనాత్మక సాహిత్య ప్రక్రియలోను ఉన్నయి. సాహిత్య గ్రంధాలను, వర్తపత్రికల వంటి ప్రచార, ప్రసార సాధనాలను చదువుకునే వాళ్లే వినియోగించుకొంటారు కాబట్టి వాటిలో ప్రమానభాషే ఉంటుంది. పాట, కథానిక, నవల నాటకం, కవిత్వం వంటి సృజనాత్మక సాహిత్య ప్రక్రియల్లో రచయిత అభిరుచినిబట్టి, అవగాహనశక్తిని బట్టి, ప్రయోగదక్షతాను బట్టి -సహజత్వం కోసం, ఓచిత్వం కోసం మాండలికాన్ని ప్రయోగించడం ఉంది;పూర్వం నుంచి ఉంది. 1993 ఆగస్టులో కాళీపట్నం రామారావుగారి సంపాదకత్వం లో 'శ్వేతారాత్రులు' కథానికల సంపుటం వెలువడింది. ఇందులో ఉన్న 15 కథానికల్లో కారెంపూడి మార్కండేయ రాసిన' నిరసన' తెలంగాణా మాండలికంలోనే సాగింది  గాని సాధరణ రచన భాషతో కొద్దిగా కాలగలపు జరిగింది.

ఎ. కె. ప్రభాకర్ అన్నె పరిశోధక విద్యార్థి 1991 పిబ్రవరి 21 నాడు నన్ను ఇంటర్వ్యూ చేసినప్పుడు ఇలా చెప్పాను. 'మాండలికంలో ఎందుకు రాశనంటే -సహజత్వం కోసం, పత్రోచితమైన భాష వాడలనుకోవడం వల్ల. 1958 లో 'వెలుగూ వెన్నెలాగోదారీ' నవల రాయడం ప్రారంభించినప్పుడు అందులో ప్రధాన పాత్ర రావులమ్మ మనస్సులో కలిగిన భావాలను ఆమె స్వగతంలో చెప్పించాల్సిన సందర్భంలో ఆ పాత్రకు సహజమూ ఉచితమూ అయిన ప్రాంతీయ 'జానపద (పామర) మాండలికాన్ని' ప్రయోగించాను.

**7.0 తెలుగు మండలికాల గురించి పరిశోధన :**

తెలుగులో మాండలికాల పరిశోధన రంగానికి ఒక దీపస్తంభంగా నిలిచినవారు భద్రిరాజు కృష్ణమూర్తిగారు అందువల్లనే భాషాశాస్త్ర పరిశోధనలో యుగవిభజన చేసేటప్పుడు పరిశోధకులు ఇలా చెబుతారు. 1) కృష్ణమూర్తి పూర్వయుగం 2) కృష్ణమూర్తి యుగం, 3) కృష్ణమూర్తి అనంతరయుగం అని,కృష్ణమూర్తిగారికి పూర్వయుగంలో మాండలికాల పరిశోధనమాట అలా ఉంచి, ఆధునిక భాషాపరిశోధనకే వ్యవస్థాపరంగా కృషి ఏదీ జరగలేదు. గిడుగు రామమూర్తి పంతులుగారి శక్తిసామర్థ్యాలన్నీ ఆధునిక భాషకు విద్యారంగంలో అర్హమయిన స్థానాన్ని తెచ్చిపెట్టడానికి ప్రాచీన కావ్యభాషావాదు లతో హోరాహోరీగా పోరాటం సలపడానికే ఖర్చయిపోయాయి. గురజాడ అప్పారావుగారి అకాలమరణంవల్ల రామమూర్తిగారు ఒంటరివారు. అయిపోయారు. అయినా ఆనుయాయుల సహకారంతో, అహోరాత్రులుగా వంతో శ్రమించి ప్రాచీన కావ్యభాషలోని డొల్లతనాన్ని, నిరూపిస్తూ ఆధునిక భాష ప్రాబల్యాన్నీ ప్రాముఖ్యాన్నీ విశదీకరిస్తూ - ఒక్క విద్యారంగంలో తప్ప తక్కిన అన్ని రంగాల్లోనూ ఆధునిక భాష దర్జాగా ప్రవేశించి నిలదొక్కుకోడానికి దోహదం చేశారు. ఈ ఆధునిక భాషనే పూర్వం, శిష్టవ్యావహారికమనీ వాడుకభాష అనీ అంటూండేవారు. దాని ఘనతను నిరూపించే గ్రంథాలనుకొన్నింటిని రామమూర్తిగారు రచించారు. గురజాడవారు 1914లో రచించిన 'మినిట్ ఆఫ్ డిసెంట్', గిడుగువారి 'ఏ మెమొరాండం ఆన్ మోడర్న్ తెలుగు' (1913)లో ఉండనే ఉన్నాయి. గిడుగువారి 'గద్యచింతామణి, బాలకవి శరణ్యం, ఆంధ్ర పండిత దిషక్కుల భాషాభేషజం మొ॥న వాటిలోని కొన్ని వారి సప్తతిపూర్తి మహోత్సవంనాటికే (1934) వెలువడ్డాయి. ఆంధ్ర, మద్రాసు విశ్వవిద్యాల యాల్లో జరిగిన భాషాపరిశోధన చాలావరకు కావ్యభాషా వ్యాకరణాలకు, ద్రావిడ భాషల తులనాత్మక అధ్యయనానికి, భాషాచరిత్రకు సంబంధించినవి.

**8.0 ముగింపు :**

ఇంతవరకు భాషను గురించిన మౌలిక భావనలను, భాష పుట్టు పూర్వోత్తరాలను గురించి, మాండలికతను గురించి తెలుగు మాండలికాలపరం గా జరిగిన పరిశోధనను గురించి, సాహిత్య రచనలో మాండలిక ప్రయోగాలను గురించి వెనకటి అధ్యాయాల్లో చెప్పుకొన్నాం. ఇప్పుడు భాషసమగ్రస్వరూపాన్ని, దాని తీరుతెన్నులను గురించి ప్రస్తావించడం అవసరం.భాష సమాజంలో పుట్టింది. దాని మనుగడ సమాజంతో ముడిపడి ఉంది. సమాజమున్నంత కాలం భాష ఉంటుంది; ఉండితీరాలి. ఒక భాష మాట్లాడేవాళ్ళలో చివరివాడు ఉన్నంతవరకు భాష జీవించే ఉన్నట్టు లెక్క డాల్మేషియన్ భాష మాట్లాడేవాడు ఒకే ఒకడు జీవించి ఉన్నట్లు జనాభా లెక్కల్లో నమోదయిందట. 1897లో జరిగిన ఒక గని ప్రమాదంలో అతడు మరణిం

చాడు. ఆ నాటినుంచి డాల్మేషియన్ మృతభాషగా పరిగణనకు వచ్చింది. ఇక్కడ 'మృతభాష' అనేమాట పారిభాషికార్థంలో ప్రయుక్తమయింది; మన ఇష్టానిష్టాలతో నిమిత్తం లేదు.

**9.0 ఆధార గ్రంథాలు :**

1. అప్పారావు, గురజాడ వేంకట, MINUTE OF DISSENT.

2. ఆళ్వారుస్వామి, వట్టికోట, 'జైలులోపల' (కథానికలు), దేశోద్ధారక గ్రంథమాల సికింద్రాబాదు)

3. ఆళ్వారుస్వామి, వట్టికోట, 'గంగు' (నవల), దేశోద్ధారక గ్రంథమాల, సికిందరాబాదు)

4. కృష్ణమూర్తి, పుప్పాల, 'జీవిత చిత్రం', 1993

5. కృష్ణమూర్తి, భద్రిరాజు 'మాండలికవృత్తి పదకోశం (వ్యవసాయ పదాలు) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు, 1962